ESTD. 1930 ప్రతి 3 అణాలు REG. No. M. 3152

# జమీన్ రైతు

సంపుటి — 23
సంచిక — 11
★
16—3—51
శుక్రవారం

మేనేజింగు ఎడిటరు: నెల్లూరు వెంకట్రామానాయుడు. ★ నెల్లూరు ★ సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి.

# సంజీవరెడ్డిగారి ఎన్నిక కొరకు రాయలసీమ ఐక్యత...!



## ప్రజల సహకారం......

సంజీవరెడ్డిగారినే మంత్రివర్గపక్షం రాష్ట్ర కాంగ్రెసు అభ్యర్థిగా నిర్ణయించింది. చివరకు, గెల్చినా ఓడినా నిలువగల ధైర్యం కలిగినవాడు సంజీవరెడ్డి మంత్రివర్గ అభ్యర్థి కాగల అవకాశాలను "జమీన్ రైతు" ఏనాడో సూచించింది.

సంజీవరెడ్డి నిర్ణయం మంత్రివర్గం పక్షంలోనే నెలకొనియున్న ద్వంద్వనాయకత్వమును సంతృప్తి పరచడమేగాక ప్రత్యర్థి రంగాగారికి అవకాశాలను ప్రయోజనాలను పరిమితపరచగలందులకుకూడా వుపయోగపడగలదని మంత్రివర్గీయుల భావన.

※

పార్లమెంటు సభ్యుడుగానో రాష్ట్ర శాసన సభ్యుడుగానో వుండాలిగాని రెండు పదవులను ఏకకాలములో నిర్వహించరాదని కేంద్ర పార్లమెంటరీబోర్డు నిర్ణయంచేసినవాడు కళా రాష్ట్ర రాజకీయములలో బీజమాత్రంగా ప్రత్యక్షమయిన సమస్యయే నేడు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్ష అభ్యర్థి నియామకంలో ప్రధానమైనదిగా కనపడింది. డాక్టరు పట్టాభి కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నిక జరిగినతర్వాత కళాను కార్యదర్శిగా నియమించుకోవడం మంత్రిత్వమునకు ఆయన రాజీనామానీయడంజరిగింది. ఆపదవీకాలం పూర్తి కాకముందే పార్లమెంటులో రాష్ట్ర శాసనసభలో ఏ ఒక్కదానిలోమాత్రంగాని సభ్యుడుగా రాజీనామానీయాలి. మంత్రివర్గీయులకు కళా చాణక్య మెంత అవసరమో తెలుసును. తమవర్గమును బలపరచుకొనుటకు ఒకరు రాజీనామాయిచ్చి, ఇంకొకరికి స్థానంయివ్వుట సంభవమేమోగాని, ఎంతప్రతిష్ఠావంతుడయినా వ్యక్తిగతంగా కళానుగూర్చి చేయు మంచిపని మంత్రివర్గీయులలోనే చీలికలు కలిగేసూచనలు కనబడ్డాయి. అంతేకాక మద్రాసునుండి ఢిల్లీ దాకాం మార్పేక తనకు గ్రూపువైరల పట్టుకూడా సడలినట్టు గ్రహించుకున్నాడు. అందుచేతనే

## పశ్చిమకృష్ణ, కర్నూలులలో ఓట్లు చీల్చుటకు ప్రయత్నం

వుండాలని నిర్ణయించబడినప్పుడు కళా మద్రాసు రాజకీయాలతో సంబంధం విడిచిపెట్టుకోడానికి యిష్టపడకపోవడంచేత పార్లమెంటు సభ్యత్వమునకు రాజీనామానిచ్చాడు. ఇంతలోనే ఆయనపదవీ విరమణసమయం దగ్గరయింది. నాసిక్ కాంగ్రెస్ సమయానికి మళ్లీ కార్యదర్శిగా నియామకం సంకోచాస్పదమైంది. మళ్లీ మద్రాసు చేరడం టాడితో అనే ప్రశ్న ఉత్పన్నమైంది. కానీ రాజీనామాచేసిన మంత్రిత్వము వచ్చేట్టు లేదు. సాధారణ శాసనసభ్యుడుగా మాత్రం వుండ వలసివచ్చినట్టుంది. కళా మంత్రివర్గం విడిచివెళ్లిన తర్వాత గోపాలరెడ్డి మంత్రివర్గంలో ప్రముఖుడు అయ్యాడు. మంత్రివర్గీయులలో కళాస్థానము నాయకత్వం ఆయన నిర్వహించాడు. కళాపున ప్రవేశమయితే తనమంత్రిత్వముకోసం ఒకరు రాజీ తెలివిగా అవకాశంచూచుకొని కళా రాష్ట్రశాసన సభాసభ్యత్వమునకు రాజీనామానిస్తూ పార్లమెంటుకు ఎన్నుకోబడ్డాడు.

※

మంత్రివర్గంలో ఆనాటి పరిస్థితులే నేటికి మరింత ప్రస్ఫుటంగా రూపొందాయి. రాష్ట్ర కాంగ్రెసుఅభ్యర్థిగా కళా సంజీవరెడ్డిగారలలో ఎవరు అనే ప్రశ్న వచ్చేసరికి నాటి యీ అంశాలే కనబడ్డాయి. సంస్థపరంగా కళాచేస్తున్న ప్రయత్నాలను అన్నిటిని ఎంతో గర్వంగా చెప్పుకొనే వారున్నారు వారిలో. అంతేగాక ప్రకాశం మంత్రివర్గం పతనానంతరం నిర్మాణమయినమంత్రివర్గంపై ప్రకాశం, రంగాలు ఏకవర్గంగా చేసిన దుమారమును విజయవంతంగా కాలక్రమేణ సడ్డపరచగలిగింది కళాయేనని వారికి తెలుసు.

అయినా కళాయేగాని అభ్యర్థిఅయితే మంత్రివర్గ అభ్యర్థిగా నిర్ణయించబడిన సంజీవరెడ్డిగారికి ఓటు రాగలవోట్లన్ని వచ్చేవికావు. ఇందుకు కారణం మంత్రివర్గీయులలో ప్రబలియున్న వైరుధ్య నాయకత్వమే. కళా యింకొకసారి వర్గశక్తియు ప్రమదృష్టిలో పెట్టుకొని "స్వా"ర్థ్యమును విడిచిపెట్టుకున్నాడు. తెలివిగలరాజకీయవేత్తల లక్షణం అది. ఇలాగ చేయడంచేత కళా, గోపాలరెడ్డిగార్ల మధ్యవిభేదాలున్నాయని, గోపాలరెడ్డిగారిని తమవైపు చీల్చుకోవాలనిచేసిన ప్రయత్నాలు నిష్ఫలములు కావడమేగాక విభేదములున్నాయని మురిసిపోయేవారికి, స్వప్రయోజనాలకోసం ఉపయోగించుకోవాలనే వారికి అభిప్రాయం, దృక్పథాల భేదము గామాత్రం యుండవచ్చును.

కళాకు, గోపాలరెడ్డిగారికికూడా అంగీకారమైన అభ్యర్థి సంజీవరెడ్డి. అందుచేత మంత్రివర్గీయులు ఐక్యంకావడమేకాక కొన్ని జిల్లాలలో అదనపుశక్తినికూడా పొందారేమో!



## ప్రభుత్వ బలం......

※

"మంత్రిగానైనా — సైనికునిగానైనా సేవ చేయడానికి సిద్ధమే"నని అభ్యర్థిగా నిర్ణయించిన తర్వాత సంజీవరెడ్డిగారు ప్రకటిస్తూ, ఆంధ్ర సంచారం ప్రారంభించారు.

కర్నూలుజిల్లాలో బి. వి. సుబ్బారెడ్డిగారు మంత్రివర్గంతరఫునే పనిచేస్తున్నారట. 5, 6 ఓట్లు వరకు కనీసం చీలతాయనుకుంటున్నారు.

ఎంత కాదనుకున్నా చెంగల్వరాయనాయుడు, మునిరత్నంనాయుడు గార్లు చిత్తూరులో సంజీవ రెడ్డిగారికే పనిచేస్తున్నారట.

రాయలసీమలో అనంతపురం — బళ్ళారి, కడపజిల్లాలలోకూడా ఆంధ్రైక్యతకు రాయలసీమ ఐక్యత నాందిఅనే నినాదంపై ఓట్లు చీల్చాలని

—[illegible]

25—3—51 సా॥ 6 గం॥కు ఆదివారము

——కోవూరు సినిమాహాలులో——

"జీవితము" సినిమా మేటితార

నృత్యకళారంజని

కుమారి **వైజయంతిమాల** డ్యాన్సు

రేట్లు:- 25, 10, 5 — స్త్రీలకు: 10.

గొప్ప బిల్డింగు విక్రయం

గూడూరు నరసింగరావుపేట స్టేషను ఎదురు మెయిన్ రోడ్డులో 13 కాపురములు వైమిద్దెలో సహా 60 అంకణములున్నాయి. కాంపౌండులో 20 అంకణముల ఖాళీస్థలం, 3 దుకాణములు, ఒక బావి యున్నవి. ప్రస్తుతం బాడుగలు రు 195/- లు. కిరాయి సం॥ 25 వేలు. సరంజామా.

—కృష్ణయ్య.

నరసింగరావుపేట — గూడూరు.

# చిత్రజగత్

ఆమంచర్ల!

## ఫిలిం విచారణ సంఘ నివేదిక

*

శ్రీ యస్. కె. పాటిల్ గారి అధ్యక్షతన 1947 లో నియమింపబడ్డ ఫిలిం విచారణసంఘం వారి పరిశీలన ఇప్పటికి పూర్తయింది, ఈ కమిటీ వారు 300 మందికిపైగా విచారించారు. ఖర్చుల క్రింద ఇవ్వబడ్డ 2 లక్షల రూపాయల గ్రాంటులో రు 1,80,000 లు మాత్రం ఖర్చుచేసారు. పాటిల్ గారు స్వంతఖర్చుతో దూరప్రాచ్యం, హాలీవుడ్ యూరప్ దేశాలు పర్యటించివచ్చారు.

ఫిలిం పరిశ్రమకు సంబంధించిన అన్ని అంశాలనుగూర్చి సమగ్రంగా వివరిస్తూ ఒక పెద్ద నివేదిక తయారుచేశారు, కమిటీవారు.

ఫిలిం పరిశ్రమాభివృద్ధికి వీరి సిఫారసులు చక్కగా ఉపకరించవచ్చునని ఆశిస్తాం.

— —

## దర్శకుడు రమేశ్ సైగాల్

"షహీద్"–"సమాధి" చిత్రాలు నిర్మించి సమర్థుడని పించుకొన్న నవదర్శకుడు రమేశ్ సైగాల్ "షిక్వా" అనే హిందీచిత్రాన్ని తయారుచేస్తున్నాడు. ప్రఖ్యాతరచయిత ఖ్వాజా అహమద్ అబ్బాస్ కథవ్రాశాడు. దిలీప్ కుమార్, శోభనాసమర్థ్ కుమార్తె నూతనసమర్థ్, ఓంప్రకాశ్, ముబారక్, జేబీతబన్నుం, మొదలైన ప్రజ్ఞావంతులైన నటీనటులు పాల్గొన్నారు.

—



సుప్రసిద్ధ ఆంగ్లరచయిత —

సోమర్సెట్ మాగ్‌హాం

ఈయన వ్రాసినవస్తైకాలు 150 లక్షలకుపైగా ప్రచురింపబడ్డాయట. కథలు, నవలలు, నాటకాలు కూడా వ్రాశాడు. బ్రిటిషు దేశంలోని ప్రఖ్యాత ఫిలింనిర్మాణసంస్థ - ఆర్థర్ ర్యాంక్ ఆర్గనైజేషన్ వారు ఇదివరకే మాగ్‌హాం రాసిన "ట్రియో", "క్వార్టెట్" అనేవి సినిమాలుగా తయారుచేశారు. అవి విజయవంతం కావడంచేత, ఆ ఉత్సాహంతో మూడోఫిలింకూడా తయారుచేద్దామని నిశ్చయించుకున్నారట. నాలుగు చిన్న కథలకు (మాగ్‌హాం రాసినవి) స్క్రిప్టు తయారుచేస్తున్నారట. అందులోనుంచి మూడింటిని మాత్రం ఎన్నుకొంటారు.

—

## 'రాంజోషి'వంటి చిత్రం మరొకటి

ప్రజాకవి హోనాజీబాలా, షేర్ రాంజోషి, జీవితాన్ని రసవత్తర చిత్రంగా సృష్టించిన డైరెక్టర్ శాంతారాం మరొక మహారాష్ట్రకవిజీవితం ఫిల్ము తీయడానికి పూనుకొన్నారు. ఈ కవిపేరు హోనాజీబాల్. శాంతారాం తయారుచేసే చిత్రం పేరు "ఘనశ్యామసుందర్" శాంతారాం కుమారుడు ప్రభాత్‌కుమార్ ఈ చిత్రానికి సీనేరియో, షూటింగు స్క్రిప్టులు తయారుచేస్తున్నాడట. పండిట్‌రావ్ నగర్కార్ అనే స్టేజినటుడు ప్రధాన పాత్రను నిర్వహిస్తాడు. ఈయన మధురంగా పాడగలడట.

* * *

శాంతారాం నిర్మిస్తున్న మరో చిత్రంపేరు "పర్ఛాయిన్" ఇందులో శాంతారాం, జయశ్రీ, లలితాపవర్ వాస్తి, మీనాక్షి, శాంతారాం కూతురు సరోజ నటిస్తున్నారు.


## 'సంసారం' జైత్రయాత్ర

—

గత 29–12–50 తేదీ విడుదలైన సాధనావారి "సంసారం" ఆంధ్రాదేశంలో జైత్రయాత్ర సాగిస్తూవుంది. నెల్లూరు మణిటాకీస్‌లో జనవరి 10 తేదీ విడుదలై గడచిన 53 దినాలకు రు 44,985–8–6 లు వసూలు (గ్రాస్ కలెక్షన్) చేసింది.

శతదినోత్సవం జరుపుకొనే లక్షణాలతో "సంసారం" సాగిపోతున్నదని చెప్పవచ్చు.


## జానపదచిత్రాల అవసానదశ

ఇంతకాలం జానపద చిత్రాలు వీరవిహారం చేశాయి. పాపం, వాటికి కాలంతీరినట్లే కనిపిస్తూంది. చిత్రనిర్మాతలలో బాగా వ్యాపించుకపోయిన జానపద చిత్ర నిర్మాణ వ్యామోహం వదలవల్సిన రీతిగానే వదలిపోతూంది. ఈ జాతికి చెందిన పెట్టెచిత్రాలు రెండో మూడో బాగా డబ్బు గడించేసరికి, ఇకెందుకు? మళ్ళించాయి అంతా తమదృష్టి అటువైపుకు. ఏ నిర్మాతను జూచినా జానపదజాతి చిత్రాలకే ధనం వెచ్చిస్తానంటాడు. పోనీ జానపదచిత్రాలు అయితేమాత్రం ఏమి, అందులోమాత్రం ఒకనీతి, ఒకప్రయోజనం వుండరాదా? అనుకుంటే, అలా తలపోసేవాడు తప్పుదు. శుద్ధమూర్ఖుడని ఆటే ఒకరెండుకోటి విజయ చేసి నిరూపించాయిజానపద చిత్రాలు.

మనం ఇన్నాళ్లూ చూస్తుండిన ఈజాతి చిత్రాలన్నింటిలోనూ ఒకటే కథామాత్రం; కొద్దిగా మార్పులుచేసి అవసరమునాలకు అనుకూల్యంగా కత్తియుద్ధమో, కాళికాదేవి ఆరాధనమో ఇరికించేవారు. నిన్న విడుదలైన ఏదోఒక జానపద చిత్రరాజం వాలుగుదెబ్బలు చేసుకుంటుంటే, ఇక రేపు రాబోయే మరో జానపదచిత్రంలో అందులోని కొన్ని హంగులు బహుశ్రద్ధగా, పరీక్షగా, జాగ్రత్తగా కాపీకొట్టి వుంటారని మనం ఘట్టిగా నమ్మవచ్చు.

పాపం, మీర్జాపురం రాజాసాహెబ్ గారు నిర్మించారుచూడండి–తిలోత్తమ. ఎంత ఉత్తమురాలైనా రాజాగారి మనవి చిత్తగించిందికాదు సరే–ఆకాశరాజు సంగతి చెప్పనెందుకు–"గీతాంజలి"గతే మేలనిపిస్తుందేమో? ఇంకా నెల్లూరికి దయచేయలేదు–"చంద్రవంక". అసలు ఎన్నో వంకలు తిరిగితేకాని పూర్తికాని ఈ చంద్రవంక ఫంకామీద దెబ్బకొట్టి పరాజయం చిత్తగించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇంక రాబోయే జానపద చిత్రాలు చాలావున్నాయి. వాటి విషయం కూడా చాలా అనుమానాలు కలిగిస్తున్నదికాని. ఇప్పుడే వాటిభవిష్యత్తు నిర్ణయించదంబాగుండదు, పాతాళభైరవి, మాయలమారి, అగ్నిపరీక్ష, స్త్రీసాహసం, రూపవతి, సౌదామిని...ఇత్యాది చిత్రాలెన్నో ఇంకారానున్నాయి. ఇవి కాస్త, రోజులు బాగుండిన కాలంలో పూనుకోబడ్డ జానపదచిత్రరాజాలు. వీటితర్వాత ఇటీవల మళ్ళీ జానపద చిత్రాలకు తలపెట్టడం సాహసంగా మారిపోయినట్లుంది. ఏ జానపదచిత్రాలైతే నిర్మాతలపాలిట కామధేనువులు కాగలవని భావించారో, అట్టి వస్తువుం ఆశాభంగం కలిగించదంమూలాన జానపద వ్యామోహాంధ్యానే ధనం ప్రవేశించిందనిపిస్తుంది. ఇక మళ్లీ సాంఘిక కథలకు గిరాకీ ఏర్పడుతుంది, తప్పదు.

—కొరకు 12 వ పేజీలో

## హాలీఉడ్‌చిత్రాల అడుగుజాడల్లో బొంబేటాకీస్‌వారి "సంగ్రామ్"

అమెరికానుంచి మనదేశానికి దిగుమతయ్యే ఆంగ్లచిత్రాలలో ఎక్కువభాగం "క్రైమ్ థ్రిల్లర్స్" తెగకు చెందినవి. అనగా వీటినిండా, కాల్చుకోడం, చంపుకోడం, తిట్టుకోడం, కొట్టుకోడం ఈ భయంకర దృశ్యాలమధ్య ఒక ఆడదాన్ని ప్రవేశపెట్టి దాంతో కొంతనాటకం జరిపించడం–ఈ విధంగావుంటాయి అమెరికాదేశపు చిత్రాలు.

మనదేశంలో సాధారణంగా ఇలాంటిచిత్రాలు చాలా అరుదు. ఇదివరకెప్పుడో చాలాం–వాడియావారినిర్మించిన స్టంటుచిత్రాలు తప్పితే. ఇటీవల మనదేశంలోనూ (బొంబాయి రాష్ట్ర చిత్రాలే) హిందీ సినిమారంగంలో తరచూ సాంఘిక చిత్రాలు తయారవుతుంటాయి. (ముఖ్యంగా హాలీవుడ్ వంటి) శైలి ఉత్తరాదివారిమీద మక్కువతో ఇటీవలకాలంలో కొన్ని చిత్రాలు ఆ దారిన తయారైనాయి. కత్తి

—కొరకు 12 వ పేజీలో


ఆదరాభిమానంతో ఆహ్వానిస్తున్నాం

— రండి —

మీరు ఒకసారి మా అంగటికి వచ్చిచూచిన

మా నగలయందుండు నాణ్యం - నమ్మకము మీకే తెలియును

ఇట్లు,






పబ్లికు సంస్థ – మీ ధనమునకు భద్రత – పురోభివృద్ధి

త్వరపడుడు

# ఆంధ్రాపిక్చర్సు కార్పొరేషన్, లిమిటెడ్,

హెడ్ ఆఫీసు : రేపల్లె – గుంటూరుజిల్లా

రిజిష్టర్డు నెం 3/47 రు

పై సంస్థ శ్రీ గవర్నమెంటువారిచే ఇండియన్ కంపెనీసు ఆక్టు ప్రకారము [1913] చట్టం ప్రకారము రిజిష్టరు కాబడినది.

షేరుహోల్డర్లు మంచిలాభము పొందుటకు మంచితరుణము.

మూలధనము రూ (500000) లు,

అయిదు లక్షలు రూపాయలు మాత్రము.

జారీచేయుటకు నిర్ణయించిన మూలధనము రూ 500000 లు.

షేరు 1-కి రూ 50/- లు

అయిదుషేర్లు తీసుకొన్నవారుమాత్రం యెలక్షన్‌లో వోటుచేయుటకు అవకాశము కలదు – పది షేర్లుగాని అంతకు పైబడి షేర్లు కొన్న వారు బోర్డు అఫ్ డైరెక్టర్లుగా యెలక్షన్‌లో వచ్చుటకు అవకాశము కలదు.

పై కార్పొరేషన్ తరపున ప్రస్తుతము తీయబోవు "సుశీల" అను తెలుగు సోషల్‌పిక్చరు తీయుటకు 1—5—51 తేదిన (ఖరనామ సంవత్సరం చైత్ర బ ౧౧ జయవారం) రోజున ప్రారంభించబోవుచుంటిమి. గనుక యావన్మంది యాకర్లు — షేరుహోల్డర్లు — తదితర్లు దిగ్విజయముగా కొనసాగించుటకొరకు ఆశీర్వదించుచూ పై సంస్థకు అవసరమైన చేయూతనొసంగుటకు కోరుచున్నాము.

(1) ఆంధ్రాపిక్చర్సు కార్పొరేషన్ లిమిటెడ్‌కు లోగడ ఆక్టరుగా సెలక్టు కాబడినవారున్నూ – అగ్రిమెంట్సు వ్రాసియిచ్చినవారున్నూ 15-4-51 తేది లోగా వారివారి సరిఅయిన అడ్రెస్సు తెలుపుతూ లేక స్వయముగా హెడ్ ఆఫీసుకు వచ్చి వివరములు తెలుసుకోవలసినది.

(2) పై సంస్థకు చెల్లించవలసిన షేర్లుబాపతు అలాటుమెంట్సు పూర్తిగా నేరుగా ఆంధ్రాబ్యాంకువారికి పంపి, మా ఆఫీసుకు తెలియపర్చుకోవలసినది.

(3) పై కార్పొరేషన్ తరఫున తీయబోవు చలనచిత్రములలో మంచిపరసనాల్టీ సంగీతము నిపుణతగల నటీనటకులు కావలయును. వారియొక్క లోగడ అనుభవము, ఛాయాచిత్రములు యీ క్రింది అడ్రెసులకు వెంటనే 31-3-51 తేది లోగా పోస్టుద్వారా పంపుకోవలసినది లేక స్వయముగా ఆఫీసులో దాఖలుచేసుకోవలసినది.

(4) పై ఆఫీసులో పనిచేయుటకు అనుభవముగల (Cashier) క్యాషియర్ కావలయును. సదరుపోస్టుకు నెల 1.కి రు 125/- లు జీతము యివ్వబడును. ప్రతిసంవత్సరము రు 10/- లు యింక్రిమెంటు యివ్వబడును. సదరు క్యాషియర్‌పోస్టు కావలసినవారు కార్పొరేషన్‌లో యిరవైషేర్లు తక్కువకాకుండా తీసుకొనవలయును.

(5) పై సంస్థలో టైపుపని చేయుటకు టైపిస్టు కావలయును. సదరు టైపిస్టుకు నెల 1.కి రు 80/- లు జీతం యివ్వబడును. వారి స్వంతమిషన్ తెచ్చుకొనవలయును. సదరు మిషన్‌కు అలవెన్సు ప్రతినెల రు 10/- లు యివ్వబడును. వెంటనే 15-3-51 తేదిలోగా కావలసినవారు దరఖాస్తులు పంపుకోవలసినది.

యిట్లు, మేనేజింగు డైరెక్టరు :-

ఆంధ్రాపిక్చర్సు కార్పొరేషన్ లిమిటెడ్,

రేపల్లె – గుంటూరుజిల్లా.

శ్రీ జి. గోపాలకృష్ణమూర్తి

ప్రొడక్షన్ మేనేజరు & ఆర్గనైజరు,

ఆంధ్రాపిక్చర్సు కార్పొరేషన్ లిమిటెడ్, పుప్పలపాడు,

[వయా] ఒంగోలు — నెల్లూరుజిల్లా.





## న్యాయశాఖ విభజన

అయ్యా,

ఇందువిషయమై తమ పత్రికలో ప్రకటించిన తర్వాత, జిల్లా కలెక్టరుగారి వుత్తర్వు యిప్పటికి రాగా, దానినిబట్టి కందుకూరులో 1-5-51 తేది మొదలు సబ్ మేజస్ట్రేటుకోర్టు వుండదనియు, అప్పటినుండి యిందు, పొన్నలూరు స్టేషన్లయిలాకా గ్రామములు కనిగిరి సబ్ మెజస్ట్రేటుకోర్టుకు చెందవలసినట్లునూ, తక్కిన గ్రామాలన్నీ కావలి సబ్ మెజస్ట్రేటుకోర్టుకు పోవలసినట్లునూ వుత్తర్వు గాబడినట్లు తెలుస్తున్నది. ఈ ఏర్పాటు ప్రజలకు చాలా అనుకూలముగావున్నది. ఈ విషయం కందుకూరు తాలూకా ప్రజలు మహాజర్లద్వారా ప్రభుత్వానికి, జిల్లా కలెక్టరుకు తెల్పుకొనియున్నారు. గత 22 తేది ఆర్థికమంత్రి గోపాలరెడ్డిగారు యిచ్చటకొచ్చినప్పుడుకూడా విశదపరచుకొనియున్నారు. ఇన్ని జరిగినతర్వాతకూడా యిందులోని సాధకబాధకములు ఏమాత్రంగమనించకుండా వుత్తర్వు పంపడం ఆశ్చర్యంగావుంది.

ప్రభుత్వంకావిస్తున్న యీకొత్త ఏర్పాటు ప్రకారం రివిన్యూకు సంబంధించినంత వరకు కందుకూరు తాలూకా ఎప్పటివలె వుండవలసినట్లున్నా, క్రిమినల్‌కు మాత్రం తాలూకా పడమటిభాగం, అనగా 143 గ్రామాలు కనిగిరి తాలూకాకు పోవలసినట్లున్నూ, తక్కిన 155 గ్రామాలు కావలి తాలూకాకు చెందవలసినట్లున్నూ విశదమగుచున్నది. ఈ ఏర్పాటువల్ల ప్రజలకు యిబ్బంది కలుగజేయడమేగాక, ప్రభుత్వానికి కూడ వ్యయం ఎక్కువగాగలదు. 50,60 మైళ్ల పర్యంతం ప్రజలుకోర్టులకు హాజరు కావాలంటే సాధ్యమయ్యేదేనా? దీనివల్ల నేరములు ఎక్కువయ్యే అవకాశం హెచ్చుగా కలుగుచున్నది.

కావున యీ క్రొత్త ఏర్పాటు అమలుకు రాగల 1-5-51 తేది 1-8-51 వరకు పొడిగించి, కందుకూరు తాలూకా ప్రజలు కోరిన ప్రకారం జరిపించవలసిందిగా కోరుచున్నాను.

ఈవిషయాన్ని జిల్లాలోని బార్ అసోసియేషన్లు కూడా తీసుకొని తగిన ఆందోళనచేయడం ధర్మమని విజ్ఞప్తి చేస్తున్నాను.

కందుకూరు —ఒక లాయర్

## పశువైద్య పరిశోధకసంస్థ రత్నోత్సవం

(3 వ పేజీ కొరవ)

కుంకేశ్వరం నుంచి తీసిన క్రొత్త వేక్సిన్‌తో ప్రస్తుతం ఇన్‌స్టిట్యూట్‌లో పరిశోధనలు జరుగుతున్నాయి. 5 మొదలు 10 ఏండ్లలోగా వ్యాధిని పూర్తిగా నిర్మూలించే పద్ధతి త్వరలోనే ప్రవేశపెట్టారు. ఈ ప్రణాళికకయ్యేఖర్చు 4 లక్షలైనా, లక్షలాది పశువులు, గొర్రెలు, మేకలు బ్రతికించబడి దేశానికికల్గేలాభంలో ఆ 4 లక్షలు ఏపాటిది?

### వ్యాధిని కుదర్చడంకంటే రాకుండానే చూడడం మంచిది

ఇన్‌స్టిట్యూట్‌లో జరిగే పరిశోధనంతాకూడా, వచ్చిన వ్యాధిని కుదర్చడంకంటే, అసలు వ్యాధిరాకుండా చేయడం మంచిదనే సూత్రం మీదనే జరుగుతూంది.

ఇన్‌స్టిట్యూట్ యొక్క "బైయోలాజికల్ ప్రొడక్ట్సు" శాఖలో వేక్సిన్, సెరా, తదితర వ్యాధినివారణ ఔషధాలుతయారుచేసి భారతదేశంలో అన్ని ప్రాంతాలకు, ఆఫ్ఘనిస్థాన్, ఇరాక్, ఈజిప్టు, సిలోన్, సయాం, మలయా, చైనా మొదలైన పొరుగుదేశాలకు పంపుతారు. 1937-38లో వ్యాక్సిన్ సరఫరా 38 లక్షల డోసులకు కొంచెం జాస్తీగావుండేది. ఇది 1949-50 లో 46 లక్షలకు హెచ్చింది. వ్యాపార దృష్టితో చూస్తే ఈశాఖవల్లేలాభం సంవత్సరానికి మూడు, నాలుగు లక్షల రూపాయలుంటుంది.

దేశవిభజనవల్ల ఏర్పడ్డ ఫలితాలలో, శరణార్థులు ప్రయాణంచేసిన దారులలో అంటువ్యాధులు వ్యాపించడం ఒకటి. వెటరినరీ సర్వీ ఇన్‌స్టిట్యూట్‌వారి బైయోలాజికల్ ప్రొడక్ట్సు శాఖ గనుక శ్రద్ధ తీసుకొని వ్యవసాయం, పశుపోషణ పరిశ్రమలను ఆ ప్రదేశాలలో పునఃస్థాపితంచేసి వుండకపోతే అంటువ్యాధులవ్యాప్తి మూలంగా చెప్పజాలనినష్టం సంభవించి వుండేది.

పశువులలో ఎక్కువగా నష్టం రావడానికి కారణం క్రిములు, కీటకాలు, చిన్న చిన్న పురుగులూ. వీటివల్ల పశువులు బక్కచిక్కడం, పనిచేయలేకపోవడం, తక్కువగా పాలివ్వడం,— మొదలైన ఫలితాలుఏర్పడ్తాయి. ఒకచిన్న పురుగు మూలంగా తోళ్ళకు కలిగినష్టం సంవత్సరానికి రు. 75 లక్షలని అంచనవేశారు. వెటరినరీ రిసర్చి సంస్థయొక్క "పేరసైటాలజీ" శాఖ కృషి ఫలితంగా వైవిధ్యమైన వ్యాధుల నిరోధించబడ్డాయి.

### పశువులకు ఆహారం

పశువులకు శాస్త్రీయమైన పద్ధతిలో ఆహారమిచ్చి పోషించేవిషయంలో న్యూట్రిషన్ శాఖవారు శ్రద్ధతీసుకొంటూరు. పశుగ్రాసపు కొరతతీర్చడానికి మూడుమార్గాలు వెదికారు. ఆహారప్రమాణాలలో మార్పు తేవడం ఒకటి, ఆహారానికి వాడే గడ్డి మొదలైన వస్తువులను బాగుపర్చడం రెండోది, మూడోది ఇన్నాళ్లూ పనికిరానివిగా

—కొరవ 13 వ పేజీలో

# ముఖ్యవార్తలు

## ప్రకాశంగారి నోటీసు

మద్రాసు మంత్రులమీద ఆరోపణలు చేస్తూ ప్రకాశంగారు శాసనసభలో ప్రవేశపెట్టిన తీర్మానం పట్ల కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రకాశంగారి చర్యను గర్హిస్తూ ఇటీవల ఒక తీర్మానం చేసింది. దానిని 4 వారాల్లోగా ఉపసంహరించుకోకపోతే వర్కింగ్ కమిటీ తీర్మానం ఆమోదించిన ప్రతిసభ్యుడి మీదా చర్యతీసుకొంటానని ప్రకాశంగారు నోటీసిచ్చారు.

## జనపనార కంట్రోల్ రద్దు

ఇటీవల పాకిస్థానుతో జరిగిన వాణిజ్య ఒడంబడిక ఫలితంగా, జనపనార, దానితో చేయబడు వస్తువులమీద కంట్రోల్ తీసివేయబడింది.

## పాకిస్థాన్‌లో కుట్ర

పాకిస్థాను ప్రభుత్వాన్ని పడద్రోయటానికి జరుగుతుండిన కుట్ర బయల్పడిందని ప్రధాని లియాకత్ ఆలీఖాన్ ప్రకటించాడు.

ఈ సందర్భంలో, పాకిస్థాన్ సైన్యంలో జనరల్ స్టాఫ్ ప్రధానసేనాని మేజర్ జనరల్ అక్బర్‌ఖాన్, అతని భార్య, బ్రిగేడ్ కమేండర్ లతీఫ్, "పాకిస్థాన్ టైమ్స్" పత్రికా సంపాదకుడు ఫియాజ్ అహ్మద్ ఫేజు అరెస్టుచేయబడ్డారు. వీరుగాక, వైమానికశాఖోద్యోగి యం. కె. జంజ్వానుకూడా అరెస్టుచేశారు.

'ముఠా నాయకు'లందరిని అరెస్టుచేయడానికి ఏర్పాట్లు చేయబడ్డాయని లియాకత్ ఆలీఖాన్ వెల్లడించాడు.

అక్బర్‌ఖాన్ అరెస్టు పాకిస్థాన్‌లో సంచలనం కలిగించింది. అతని అత్త బేగం షానవాజ్ (పాక్ రాజ్యాంగ పరిషత్తు సభ్యురాలు) రాబోయే ఎన్నికలకు తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకొన్నది.

## సంవత్సరాంతంలో ఎన్నికలు

పత్రికావిలేఖరుల సమావేశంలో ప్రధాని నెహ్రూ, సాధారణ ఎన్నికలు ఈ ఏడే నవంబర్ లేదా డిశంబర్ నెలలో తప్పనిసరిగా జరుగుతాయని తెలిపారు. కమ్యూనిస్టుపార్టీ మీద కొన్ని రాష్ట్రాలలో నిషేధంవున్నా, వ్యక్తిగతంగా కమ్యూనిస్టులు ఎన్నికలలో పాల్గొనే అవకాశం వుంటుందనికూడా చెప్పారు.

## ఆస్ట్రేలియా కమ్యూనిస్టు వ్యతిరేక చట్టం చెల్లదు

పోయిన సంవత్సరం అక్టోబర్‌లో ఆస్ట్రేలియాలో చట్టరూపం ధరించిన కమ్యూనిస్టు నిర్మూలన చట్టం చెల్లనేరదని ఆస్ట్రేలియా హైకోర్టు తీర్పుచెప్పింది. ప్రభుత్వం ప్రివీకౌన్సిలుకు అప్పీలు చేస్తుందట!

## ఏ. కె. గోపాలన్ కేసు విచారణ

మలబార్ కమ్యూనిస్టు ఏ. కె. గోపాలన్‌ను విడుదలచేస్తూ ఇదివరలో హైకోర్టువారు తీర్పు చెప్పిన మరుక్షణమే, కోర్టువిడిచి రోడ్డుమీదికి వచ్చిన గోపాలన్ను మళ్ళీ అరెస్టుచేశారు. ఇలా అరెస్టు చేయడం అక్రమమని గోపాలన్ మళ్ళీ హైకోర్టులో అర్జీపెట్టాడు. విచారణ పూర్తయింది. తీర్పు మార్చి 19 తేదీకి వాయిదాపడింది.

---

# శ్రీ సి. వి. కృష్ణయ్య గారి పర్యటన

(7 వ పేజీకొరవ)

విక్రయించి. ఆ విక్రయధనమును సొసైటీలలో నుంచి, దానిపైవచ్చు వడ్డీని పంటలుపండని కాలములలో వినియోగించునట్లు ఏర్పాట్లు చేసియున్నారు.

3 గ్రెయిన్ బ్యాంకులు

అనగా ధాన్యములను సేకరించి, భద్రపరచి తర్వాత విత్తనములకుగా ఉపయోగించుటకును ధరలు హెచ్చినప్పుడు విక్రయించుటకును, యీ బ్యాంకీలు ఉపయోగపడుచున్నవి.

4 రూరల్ రికన్‌స్ట్రక్షన్ సొసైటీలు

అనగా గ్రామముల అభివృద్ధికై సంఘములను ఏర్పాటుచేసి, గ్రామములు అన్ని విధముల వృద్ధి అగుటకు కావలసిన ఏర్పాట్లు చేసియున్నారు.

## మనదేశానికి సహకార వ్యవసాయం అవసరం.

వ్యవసాయాభివృద్ధికై నేను యింతవిపులముగా ఎందుకు చెప్పుచున్నాననగా, మనదేశములో 100 కి 90 మంది వ్యవసాయము వలన జీవనము చేయుచున్నారు. జనాభా అతివ్యాపితముగా వృద్ధియగు చున్న మనదేశములో ఆహారపదార్థములు ఎక్కువగా పండించక తప్పదు. అందువలన మన వ్యవసాయ విధానములో యితర దేశములలోవలె, సంస్కారములు చేయవలసిన అవసరమెంతేనియు కలదు. ఈ గొప్పమార్పులన్ని రావలయునన్న, సహకారగుణము అవసరము. సహకార గుణము రావలయునన్న విద్యఅవసరము. 100 కి 99 మంది చదువుకొన్నవారున్న దేశములలో పై చెప్పిన సంస్కారములన్నియు జయప్రదముగా జరుగుటకవకాశమున్నది.

## అమెరికా + ఇండియా

ఆ దేశములలోని ప్రజలు యంత్రసహాయముతో చాల అభివృద్ధిపొందియున్నందున వారి సంపాదనశక్తి ఎక్కువగానున్నది. ఉదాహరణముగా, అమెరికా దేశములో ఒక వ్యక్తియొక్క సంవత్సర ఆదాయము రూ 6900 లు అయితే మనదేశములో ఆదాయము రూ 270 మాత్రమే. అనగా అమెరికా పౌరుని ఆదాయము మన దేశీయుని ఆదాయముకన్న 24 రెట్లు అధికముగానున్నది. అందువలననే అమెరికాదేశము సకల ఐశ్వర్యములతో తులతూగుచున్నది. న్యూయార్కు నగరములోని ముఖ్యమైన వీధులలో ఒక చదరపు అడుగు స్థలము కొన్ని లక్షల రూపాయల విలువ కలిగియున్నది. దీనినిబట్టి అమెరికా దేశమును ఎంత భాగ్యవంతమైన దేశముగా చేయగలిగిరో మనకు తెలియుచున్నది.

అమెరికాతో పోల్చిచూడగా మనదేశమెంత దీనస్థితిలోనున్నదో గమనించుడు.

## మనదేశమూ అభివృద్ధికాగలదు

ఆ దేశములలోని పరిశ్రమలు, వ్యవసాయములోని విధానములను పరస్పర సహకారము మనదేశములోకూడ ఏర్పాటుచేసి, మనముకూడా, ఆ దేశములవలె, ఎక్కువ ధనమార్జించి, ఎక్కువ సౌకర్యము లనుభవించవచ్చునని నా దృఢ అభిప్రాయము.

---


మార్చి 15 తేదీ ఆంధ్ర, నైజాములలో

బ్రహ్మాండమైన విడుదల





Printer & Publisher N. Sreeramamurthy, Zamin Ryot Power Press, 170 Thipparajuvari St. Nellore.